క్లుప్తంగా

అన్నదానం

గోస్పాడు: యాళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శకుంతలమ్మ సహకారంతో అన్నదానం చేశారు. గురువారం ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణులు, రోగులు మధ్యాహ్న సమయంలో భోజనానికి ఇబ్బందులు పడకూడదని భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. డాక్టర్లు మాధవి, రాజేష్ శివాని, ప్రశాంత్ శ్రీనివాసులు ,ప్రియదర్శిని, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నంద్యాలటౌన్: ప్రయాణికుల సౌకర్యార్థం మెరుగైన సేవలు అందించేందుకు శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నంద్యాల డిపో మేనేజర్ గంగాధరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సెల్: 9959225800కు ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య ప్రయాణికులు ఫోన్ చేసి సమస్యలు, సూచనలు, సలహాలు తెలియ జేయవచ్చని పేర్కొన్నారు.

గర్భిణులు వైద్యుల సూచనలు పాటించాలి



గర్భిణికి సూచనలిస్తున్న వైద్యురాలు

ఉయ్యాలవాడ : గర్భిణులు వైద్యుల సూచనలు పాటించాలని వైద్యాధికారులు శివలింగమ్మ, వెంకటసుబ్బయ్య సూచించారు. గురువారం పెద్దయమ్మనూరు, ఉయ్యాలవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 52 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 22 మంది హైరిస్క్‌లో ఉన్నట్లు గుర్తించి పలు సూచనలు చేశారు.

వైద్యాధికారి బదిలీ..

ఉయ్యాలవాడ 24 గంటల పీహెచ్‌సీలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న రమేష్‌చంద్ర బాలాజీ బదిలీ అయ్యారు. ఈయన చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ కేంద్రంలోని మెడికల్ కళాశాలకు బదిలీ అయినట్లు స్థానిక వైద్యాధికారి వెంకటసుబ్బయ్య తెలిపారు.

శుద్ధజల కేంద్రం ప్రారంభం



శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తానా అధ్యక్షుడు నిరంజన్

దొర్నిపాడు: మండలంలోని బుర్రారెడ్డిపల్లె గ్రామంలో తానా అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్ తానా అండ్ ఎస్ఎస్ ఫౌండేషన్ సహకారంతో రూ.10 లక్షలతో ఇంద్రావతి జ్ఞాపకార్థం నీటి శుద్ధి కేంద్రంను ప్రారంభించారు. మండలంలో ఇంకా రెండు ప్లాంట్లను ఉర్పాటు చేస్తామని చెప్పారు.తానా సహకరాంతో పేద విద్యార్థులకు రూ.20వేలు, దివ్యాంగులకు ట్రైసైకిళ్లు ఇప్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా స్థలదాత సుజాతను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ తిరుపాల్, పుల్లయ్య చౌదరి, మాదాల సుబ్బారావు, లింగుట్ల వెంకటనాయుడు, రమేష్ చౌదరి, ఉప సర్పంచ్ బాలసుబ్బయ్య పాల్గొన్నారు.

నిషేధిత మందులు విక్రయిస్తే చర్యలు



స్టాకు రికార్డులను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి

ఆళ్లగడ్డ: ఎరువుల దుకాణాల యాజమానులు నిషేధిత మందులను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన పట్టణంలోని రసాయన ఎరువుల, విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. స్టాకు రికార్డులు, విక్రయించే మందుల వివరాలను పరిశీలించారు. రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. నిబంధనల ప్రకారం దుకాణాలను నిర్వహించాలని లేదంటే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

ఐకమత్యంతో మెలగాలి

దొర్నిపాడు: పల్లెల్లో పగలు, కక్షలకు ప్రజలు దూరంగా ఉంటూ ఐకమత్యంగా మెలగాలని ఎస్ఐ తిరుపాల్ సూచించారు. గురువారం మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కలిసికట్టుగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ముఖ్యంగా పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలన్నారు. అలాగే యువకులు బెట్టింగులు, ప్రైవేటు రుణయాప్‌ల వలలో పడొద్దని కోరారు. ప్రతి ఒక్కరూ దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను అరికట్టవచ్చన్నారు. ఏదైనా సమస్యలు తలెత్తితే సామరస్యంగా పరిష్కరించుకోవాలని, అలా కాని పక్షంలో పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన





మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి , సంక్షేమ పథకాలను సూచించే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

గోస్పాడు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం మొదటగా గోస్పాడులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఐడీసీ డైరెక్టర్ ముక్కమల్ల ప్రహ్లాదరెడ్డితో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ గ్రామాన సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని, అందులో ఒక్క గోస్పాడు గ్రామానికి రూ.26.83 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు. నవరత్నాలు, ఆంధ్రుల ప్రగతికి రథచక్రాలు అన్న నినాదంతో జగనే ఎందుకు కావాలంటే నినాదంలో భాగంగా పల్లెకు పోదాం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రత్యక్ష నగదు బదిలీ కింద 25 పథకాలు, పరోక్ష ప్రయోజనాల కింద 8 పథకాలు ప్రజలు లబ్ధి పొంది గోస్పాడు గ్రామంలోనే రూ.26.83 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. అనంతరం పథకాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ అనసూయ, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, ఎంపీపీ ఆర్థర్‌సైమాన్, వైస్ ఎంపీపీ రా జు, నాయకులు వివేకానందరెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి పథకాలు..

దొర్నిపాడు: నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో గ్రామంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేశారని ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని బుర్రారెడ్డిపల్లె సచివాలయ పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కోసం సచివాలయ పరిధిలో రూ.24.86 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. గ్రామ వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం సరఫరా చేసిన బుక్‌లెట్లను అందజేసి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ శకుంతలారెడ్డి, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు శివారెడ్డి, శ్రీపతి ప్రసాద్, సుబ్బారెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, ఈఓపీఆర్డీ శ్రీనివాసులు, ఉప సర్పంచి బాలసుబ్బయ్య, పీఎస్ మహేష్ పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : స్థానిక గ్రామ సచివాలయ ఆవరణలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, అధికారులు కలిసి గురువారం ఆవిష్కరించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సచివాలయ పరిధిలో నాలుగ సంవత్సరాలలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల కోసం రూ.40,38,65,034 ఖర్చు చేశామన్నారు. 6,552 మంది లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.18,17,47,980ను ప్రత్యక్షంగా వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. పరోక్షంగా 2,175 మంది లబ్ధిదారులకు రూ. 8,49,40,791 అందజేశామన్నారు. ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, సర్పంచ్ మేకల ఓబులేస్, ఏఓ రాజేంద్రకుమార్, కార్యదర్శి జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆరికట్ల శివరామకృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

రుద్రవరం: స్థానిక గ్రామ సచివాలయం-1లో పల్లెకు పోదాం అనే కార్యక్రమంలో భాగంగా తొలిరోజు గురువారం గ్రామసభ నిర్వహించారు. ఎంపీపీ బాలస్వామి, సర్పంచు బైరి విజయ లక్ష్మీ, కన్వీనర్లు నాగేష్,లింగం బ్రహ్మయ్యతో కలిసి ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల వివరాలను తెలియజేసే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ సచివాలయం 1 పరిధిలో డీబీటీ,నాన్ డీబీటీ కింద దాదాపు రూ.22.14 కోట్లు ప్రభు త్వం ఖర్చు చేసిందని వివరించారు. సంక్షేమ పథకా ల ద్వారా 1,031 మందికి లబ్ధి చేకూరిందని తెలిపా రు.నోడల్ అధికారి శ్రీనివాసశర్మ, సచివాలయ నోడల్ అధికారి చెన్నయ్య, ఏపీఓ ప్రతాప్, పంచాయతీ కార్యదర్శులు నాయక్, మౌనిక, నాయకు లు బైరి బ్రహ్మం, జయరాముడు,వార్డు సభ్యులు,వలంటీర్లు,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సమన్వయంతో ముందుకు సాగాలి

ఆళ్లగడ్డ: ప్రజాప్రతినిధులు, అధికారలు సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుక వచ్చిందన్నారు. గ్రామ స్థాయి నుంచి ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల గురించి వివరించాలని చెప్పారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏమైనా సమ స్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని సభ్యులకు సూచించారు. ఎంపీడీఓ మహబూబ్‌ఖాన్, మండల ఉపాధ్యక్షుడు నాసారి ప్రసాద్, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

పండుగలా 'పల్లెకు పోదాం'

ఆళ్లగడ్డ: వైఎస్సార్‌సీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లెకు పోదాం' కార్యక్రమం నియోజకవర్గంలో పండుగలా ప్రారంభమైంది. 'వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం రూరల్ మండలం అహోబిలంలో ప్రారంభించారు. ముందుగా గ్రామ సచివాలయ ఆవరణలో సర్పంచ్ వీరమ్మ ఆధ్వర్యంలో ఎంపీడీఓ మహబూబ్ ఖాన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి పాల్గొని ప్రారంభించారు. గ్రామంలో నాలుగున్నరేళ్లలో పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రూ.14.32 కోట్లు, పరోక్ష ప్రయోజనాల ద్వారా రూ.6.55 కోట్లు మొత్తం 20.88 కోట్లు లబ్ధి చేకూరిందని వివరించారు. రోజుకు 15 కుటుంబాలను కలిసి గత ప్రభుత్వానికి - వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చాటిచెప్పాల్సిన బాధ్యత వలంటీర్లు, గృహ సారథులపై ఉందన్నారు. అనంతరం సచివాలయంలో పథకాలను వివరించే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి, గ్రామ ప్రధాన కూడలిలో పార్టీ జెండాను పార్టీ మండల అధ్యక్షుడు ఆవిష్కరించారు. అనంతరం ఆపు బాబు నాటకం.. జగనే మా నమ్మకం కార్యక్రమాన్ని మండల జేసీఎస్ కన్వీనర్ రామకృష్ణ చేపట్టారు.కేడీసీ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ నాసారి ప్రసాద్, సచివాలయ కన్వీనర్లు నరసింహారెడ్డి, విశ్వనాథరెడ్డి ఉన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో..

'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ఆళ్లగడ్డ మున్సిపాలిటీలోని ఎంవీ నగర్ వార్డు సచివాలయ పరిధిలో కమిషనర్ రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి బుక్‌లెట్‌లు విడుదల చేశారు. కౌన్సిలర్ గురుమూర్తి, వరప్రసాద్‌రెడ్డి, నరసింహులునాయకులు రాజారెడ్డి, శంకర్‌రెడ్డి, నజీర్ ఉన్నారు.

నంద్యాల(అర్బన్): రూ. 20.85కోట్లతో అయ్యలూరు గ్రామ సచివాలయం-1 పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయని ఎంపీపీ ప్రభాకర్ తెలిపారు. మండలంలోని అయ్యలూరు గ్రామంలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమం ఎంపీడీఓ సుగుణశ్రీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా అయ్యలూరు గ్రామ సచివాలయం -1 పరిధిలోని 7,464 మందికి 33 పథకాల ద్వారా రూ.20.85 కోట్లు లబ్ధిచేకూరిందన్నారు. వైస్ ఎంపీపీ పుష్పలత, ఎంపీటీసీ రషీద్, నాయకులు రవికుమార్‌రెడ్డి, బసవేశ్వర్‌రెడ్డి, షఫీ, కటారి బాలుడు, రాంపుల్లయ్య, ఈఓఆర్డీ మహీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నంద్యాల(సిటీ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో పేద ప్రజల జీవన విధానంలో సమూల మార్పులు వచ్చాయని వక్తలు పేర్కొన్నారు. వార్డుకు పోదాం కార్యక్రమంలో భాగంగా గురువారం పొన్నాపురం-1 సచివాలయ పరిధిలో ప్రభుత్వం అందించిన పథకాలు, లబ్ధిదారుల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్‌మాబున్నిసా, కమిషనర్ రవిచంద్రారెడ్డి, కౌన్సిలర్ పరుచూరి నారాయణమ్మ, వార్డు ఇన్‌చార్జ్ పరుచూరి శ్రీరాములు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి ఆవిష్కరించారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, వార్డు ఇన్‌చార్జ్‌లు కాల్వ నాగరాజు, సన్నల సాయిరాంరెడ్డి, జాకీర్ హుసేన్ పాల్గొన్నారు.



బుర్రారెడ్డిపల్లెలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ



ఉయ్యాలవాడలో మాట్లాడుతున్న బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి

జగనన్న మేలును ఇంటింటికీ వెళ్లి తెలియజేయండి



చాగలమర్రిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

చాగలమర్రి: జగనన్న ప్రభుత్వంలో చేసిన మేలును పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరించాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన గురువారం స్థానిక చాగలమర్రి- 1 సచివాలయంలో పార్టీ జెండాను,మా నమ్మకం నువ్వే జగన్ లోగోను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ తులసమ్మ, ఎంపీడీఓ మహబూబ్‌దౌలా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మీకు మీ కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే మాకు వచ్చే ఎన్నికల్లో ఓటు వేయండని చెప్పే ధైర్యం జగనన్నకు మాత్రమే ఉందని చెప్పారు. జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ షేక్ బాబులాల్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ముల్లా.రఫీ, ఉప సర్పంచ్ షేక్ మహమ్మద్ సోహెల్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, డైరెక్టర్ జాబీర్, నాయకులు ముల్లా బురాందీన్, షరీఫ్, అబ్దుల్లా, ముల్లా ఖాదర్‌బాషా, ముల్లా ఇబ్రహీం, షబ్బీర్, మనోహర్‌రెడ్డి, బాబు పాల్గొన్నారు.

నివాళి..

మూడు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన ఈఓపీఆర్‌డి సుదర్శనరావు చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సుదర్శనరావు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



నంద్యాలలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



సంక్షేమ ఫలాల బోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ, అధికారులు



ఆళ్లగడ్డలోని ఎంవీనగర్ వార్డు సచివాలయంలో బుక్‌లెట్‌లు విడుదల చేస్తున్న దృశ్యం



అహోబిలంలో పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న నాయకులు, అధికారులు



రుద్రవరంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

రెడ్‌క్రాస్ సొసైటీ సేవా కేంద్రం ప్రారంభం



రెడ్‌క్రాస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

నంద్యాల(వ్యవసాయం): ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయాన్ని సొసైటీ అధ్యక్షుడు,జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ శామూన్, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. స్థానిక శ్రీనివాస సెంటర్ ఎన్‌టీఆర్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీకి తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అందరికీ అందుబాటులో కార్యాల యాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉండే విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు, సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్‌పై శిక్షణ ఇవ్వడంతో పాటు అవయవదానం, సీజనల్ వ్యాధులు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ తొలిరోజు 20 మంది రక్తదానం చేశారని, అవయవదానం అంగీకార పత్రంపై దాదాపు 50మంది సంతకాలు చేశారని చెప్పారు. ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్, వీల్‌చైర్లు అవసరమైన వారికి కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. డీఆర్‌ఓ పుల్లయ్య, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ జఫరుల్లా, కర్నూలు జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ గోవిందరెడ్డి, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, నాగేశ్వరరావు, ఉస్మాన్, మద్దిలేటి, మారుతి పాల్గొన్నారు.

దుకాణదారులపై చర్యలు తీసుకుంటాం

సాక్షి ఎఫెక్ట్



ఎండిన వరి పైరును పరిశీలిస్తున్న దృశ్యం

రుద్రవరం: మండలంలోని లింగమయ్యస్వామి ఆలయ సమీపంలో గడ్డి మందు పిచికారీతో వరి పైరు ఎండిన తీరును గురువారం సాక్షి దినపత్రికలో వార్త ప్రచురితమైంది. ఇందుకు వ్యవసాయ అధికారులు స్పందించారు. మండల వ్యవసాయాధికారి శ్రీకృష్ణ, ఏఈఓ రాజు ముందుగా మండలంలోని అలమూరులోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీలు చేశారు. అనంతరం లింగమయ్యస్వామి సమీపంలో ఎండిన వరి పైరును పరిశీలించి రైతు నుంచి వివరాలు సేకరించారు. ఏఓ మాట్లాడుతూ వాడిన మందుల వల్లే పైరు ఎండిందని విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఘనంగా ఉర్దూ భాష దినోత్సవం

నంద్యాల(న్యూటౌన్): నూనెపల్లెలోనున్న ఖలీల్ సిద్ధిఖీ హైస్కూల్‌లో గురువారం అల్లామా ఇక్బాల్ జయంతి సందర్భంగా ఉర్దూ భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం కేఎం షఫీవుద్దీన్ సిద్ధిఖీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ముస్తాక్ మహమ్మద్ సిద్ధిఖీ మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పలు విద్యాభివృద్ధి కార్యక్రమాలను అభినందించారు. అనంతరం ఎండీ జమాన్‌ను సన్మానించారు.

నంద్యాల(వ్యవసాయం): ఉర్దూ భాషను సజీవంగా ఉంచుదామని ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ డాక్టర్ నౌమాన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక వివేకానంద ఆడిటోరియంలో ప్రముఖ ఉర్దూ సాహితీ వేత్త అల్లామా ఇక్బాల్ జయంతి, ఉర్దూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉర్దూ ఐకాన్, ఉర్దూ రథన్ అవార్డుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డులను ప్రదానం చేశారు. ఉర్దూ భాషాభివృద్ధికి తోడ్పాటు చేసిన వారికి ఉర్దూ ఐకాన్ అవార్డును కేజీ ఖాజాహుసేన్‌కు అందజేశారు. ఉర్దూ రథన్ అవార్డులకు షేక్ అబ్దుల్‌సత్తార్, మహబూబ్‌ఖాన్, నైమూర్ రహిమాన్, ముల్లా మహమ్మద్ ఇబ్రహీం, నూర్ మొహిద్దీన్, నూర్జహాన్, అఖిలభాను, నాజిమాబేగం, గౌస్‌బీ, రెహనాపర్వీన్, జువేరియా భాను, అబ్దుల్‌రవూఫ్, ప్రేమ్‌కుమార్‌లకు అందజేశారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మెమొంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. అబ్దుల్ అజీజ్ రూపొందించిన ఉర్దూ కవుల ఆల్బం ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఏపీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌సుకూర్, కర్నూలు డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ అయూబ్ హుసేన్, అబ్దుల్‌సమ్మద్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ కలాముల్లా, యూనిస్ పాల్గొన్నారు.

11న దివ్యాంగ ఉద్యోగుల సమావేశం

నంద్యాల(న్యూటౌన్): ఈనెల 11వ తేదీన టెక్కె మార్కెట్ యార్డులో దివ్యాంగ ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు చంద్రశేఖర్ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న దివ్యాంగ ఉద్యోగులు హాజరై ఐక్యత చాటాలన్నారు. దివ్యాంగుల సమస్యలు, పరిష్కార మార్గాలు, నంద్యాల జిల్లాలో ప్రత్యేక హౌసింగ్ కాలనీ ఏర్పాటుపై చర్చ ఉంటుందని, అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు.

దత్తాత్రేయస్వామికి విశేషపూజలు

శ్రీశైలంటెంపుల్ : లోక కల్యాణం కోసం శ్రీశైల దేవస్థానం గురువారం ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన శ్రీదత్తాత్రేయస్వామికి విశేష పూజలు నిర్వహించింది. పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజ జరిపించి అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాది, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించింది.

పార్టీలకు అతీతంగా పథకాల అందజేత



మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

గోస్పాడు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో అర్హులందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులు చెప్పిన వారికే పథకాలు అందేవని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం యాళ్లూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని కూడా అమలు చేసి ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరోసారి దీవించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శకుంతలమ్మ, ఎంపీపీ ఆర్థర్ సైమాన్, వైస్ ఎంపీపీ జనార్దన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ రామసుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ బెక్కం నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు భారతి, కళ్యాణి, నాయకులు కై ప శివరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, బెక్కం రామేశ్వరరెడ్డి, కై ప శ్రీనివాసరెడ్డి, బెక్కం రాజారెడ్డి, ద్వారం సుధాకర్‌రెడ్డి, మండల అధికారులు భాస్కర్, విజయ్‌శేఖర్, అనసూయ, రాజశేఖర్ రెడ్డి, నాగజ్యోతి పాల్గొన్నారు.

కోలుకోలేక యువకుడి మృతి

శిరివెళ్ల: చెన్నూరుకు చెందిన జబ్బారి అరుణ్‌కుమార్ (25) కోలుకోలేక గురువారం మృతి చెందాడని ఎస్ఐ సురేష్ తెలిపారు. కొంత కాలంగా కడుపు నొప్పితో బాధ పడుతూ భరించలేక ఈ నెల 5న ఇంట్లో పురుగు మందు సేవించి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. చికిత్స నిమిత్తం బంధువులు నంద్యాలకు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో ఉన్నత వైద్యం కోసం కర్నూలుకు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి ప్రభుదాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా ఎమ్మెల్యే గంగులబిజేంద్రారెడ్డి గ్రామానికి చేరుకుని మృతుడి తల్లిదండ్రులను ఓదార్చి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

ట్యాంక్ నిర్మాణ పనుల పరిశీలన

శిరివెళ్ల: కోటపాడులో రూ. కోటితో నిర్మితమవుతున్న వాటర్ ట్యాంక్ పనులను గురువారం ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి మనోహర్ పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ జల జీవన్ మిషన్ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీటిని సరఫరా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. జనాభా ఆధారంగా అదనపు ట్యాంక్‌లు, కొత్త పైప్ లైన్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఏఈఈ కిరణ్‌బాబు, ఉన్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

నంద్యాల(న్యూటౌన్): బనగానపల్లెలోని జెడ్పీహెచ్ బాలుర పాఠశాల హెచ్‌ఎం జానకిపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు కోరారు. గురువారం డీఈఓ సుధాకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో గత మంగళవారం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు మాధవస్వామి సెలవుల్లో ఉన్నాడని, ఆ రోజు హెచ్‌ఎం పదవ తరగతి గదిలోకి వెళ్లి మాధవస్వామిని, విద్యార్థులను దూషించిందన్నారు. మూల్యాంకణ పరీక్షలకు విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేయడం, విద్యార్థినులను ప్రైవేటు పాఠశాలలో చేరమని చెప్పడం వంటి వాటిపై విచారణ చేయాలన్నారు. నాయకులు మునిస్వామి, పవన్‌కుమార్, రవి, నరసింహులు పాల్గొన్నారు.